## పోలీస్‌స్టేషన్‌ల అధునీకరణ,మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**-రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి

**కొడంగల్,సెప్టెంబర్ 20ప్రభాతవార్త**

రాష్ట్రంలో పోలీస్‌స్టేషన్‌ల ఆధునీకకరణ,మౌలిక సదుపాయాల కల్పనకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైరే మ్న్ ఆర్.గురునాథ్‌రెడ్డి తెలిపారు.ఈ మేరకు శుక్రవారం హైద్రాబాద్‌లోని తెలంగాణా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కకారా ్యలయంలో మొదటి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలో పోలీస్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి సమావేశంలో చర్చించారు.పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణం తదితర అంశాలపై పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.గురునాథ్‌రెడ్డి చైర్మేన్‌గా పదవి బాధ్యతలు సీ్వకరించాక మొదటి సారి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్‌ల ఆధునీకరణ,మౌలిక సదుపాయాల కల్పనకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. సమావేశంలో రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులు స్పెషల్ చీఫ్ సెక్రటరీ హోమ్ డిపార్ట్‌మెంట్ రవిగుప్త,పోలీసు ఉన్నతాధికారులు సౌమ్య మిశ్ర,రమేష్,తులసీధర్,ఆర్.సి కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి పలువురు రాష్ట్ర స్ధాయి పోలీసు అధికారులను మరా ్యద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.

## పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే ఇవ్వాలని మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు స్వప్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం, మంచాల మండల కార్మికులు శుక్రవారం ఎంఈఓకు వినతీ పత్రాన్ని అందజేశారు. అదేవిదంగా ఈ నెల 23న తలపెట్టిన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కోశాధికారి సరిత, నాయకురాళ్లు అలివేలు, సుగుణమ్మ తదితరులున్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## చేపలు పట్టడానికి వెళ్లి నీటికుంటలోపడి వ్యక్తి మృతి

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్20,ప్రభాతవార్త ః**

దుద్యాల్ మండలం చిల్‌మూల్‌మైలారం పులిచెర్లకుంటతాండలోని చెర్లకుంటలో చేపలు పట్టడానికి వెళ్ళి వ్యక్తి మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది.ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం దుద్యాల్ మండలం చిల్‌మూల్‌మైలారం గ్రామానికి అనుబంధంగా ఉన్న పులిచెర్లతాండకు సమీపంలో ఉన్న చెర్లకుంటలో బుక్కి అంజిలప్ప వయస్సు(45) అనే వ్యక్తి చెర్లకుంటలో చేపలు పట్టడానికి వెళ్ళి కుంటలో ఉన్న మోటార్ దగ్గరకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి చనిపోవడం జరిగిందని ఎస్ఐ అన్నారు.మృతుని భార్య నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# దేవుడు ప్రాణం పోస్తే.. వైద్యుడు నిలబెడతాడు

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-షాద్‌నగర్ డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం**

**షాద్‌నగర్, సెప్టెంబరు 20,ప్రభాతవార్త, :**

మనిషికి దేవుడు ప్రాణం పోస్తే..దానిని ఆపద సమయాల్లో నిలబెట్టే వాడు వైద్యుడు అని, అందుకే పవిత్రమైన వైద్య వృత్తిలో నిష్పక్షపాతంగా సిబ్బంది పనిచేసి ప్రభుత్వానికి, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో షాద్‌నగర్ డివిజన్ వైద్య, ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా మాతా, శిశు సంరక్షణ అధికారి పూనమ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ హాజరయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి షాద్‌నగర్ డివిజన్‌లోని వివిధ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లోని డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. సమీక్ష సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ప్రైవేటులో దోపిడీ విధానం ఎక్కువగా ఉందని, ప్రజల నుండి అనవసరంగా ఎక్కువ డబ్బులు గుంజుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు, మైళిక సదుపాయాలు అఉన్నాయని, వాటిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించి వారికి నాణ్యమైన వైద్యాన్ని గ్రామీణ స్థాయిలో, పట్టణ స్థాయిలో అందించాలని అన్నారు. తను అందరినీ తప్పు పట్టడం లేదని, కొందరు వైద్యాన్ని వ్యాపారంగా మలిచి కాసులకు కక్కుర్తి పడి ప్రజలను ఆర్థికంగా పీడించుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తను గ్రామ సర్పంచ్‌గా ఉన్నప్పటి నుండి ప్రభుత్వ సిబ్బంది వైద్య సేవలు చూస్తున్నానని, వైద్య సిబ్బందికి గ్రామాల్లో తాము ఎంతో మర్యాదను ఇచ్చే వారిమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాలకు, ఆశాలకు రెండవ ఏఎన్ఎంలకు సరైన జీతభత్యాలు లేవని వాటి గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో అన్ని రకాల వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచిందని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

# తక్షణమే బిసి కులగణన చేపట్టాలి

**- తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**- రంగారెడ్డి కలెక్టర్ కార్యలయం ఎదుట ధర్నా, వినతిపత్రం అందజేత**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

బీసీ కుల గణన వెంటనే చేపట్టాలని తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డామాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ఫ్రంట్ చైర్మన్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. బిసి కుల గణన చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలముందు కామారెడ్డి డిక్లరేషన్ సభలో ఇచ్చిన వాగ్ధానాన్ని వెంటనే అమలు చేయాలన్నారు. బీసీ కుల గణనకు సహకరించడానికి అన్ని పార్టీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. కులగణన చేయని యడల గ్రామస్థాయి నుండి ఉధ్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిదంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మేంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల చేయక విద్యార్థులను కళాశాలల యాజమాన్యాలు సర్టీఫికేట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో వరికుప్పల శ్రీశైలం, శేఖర్ రఘు, పర్వతాలు, కృష్ణయాదవ్, విద్యార్థులు తదితరులున్నారు.



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న తెలంగాణ బీసీ ఫ్రంట్ నాయకులు

## టీచర్‌ను సస్పెండ్ చేయాలని గ్రామస్తుల డిమాండ్



గ్రామస్లుతో మాట్లాడుతున్న అధికారులు.

**చౌడపూర్,సెప్టెంబర్20,ప్రభాతవార్త ః**

చౌడపూర్ మండల పరిధిలోని కోత్తపల్లి బాలుర గిరిజన ఆశ్రమపాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాజనాయక్‌ను విధుల నుండి తొలగించాలని గ్రామస్తులు పాఠశాలముందు బైఠాయించారు.ఆశ్రమపాఠశాలలో ఎస్‌జీటీ టీచర్‌గా కొనసాగుతున్న రాజునాయక్ సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని,ఉపాధ్యాయ వృత్తికే ఆటంకం కలిగిస్తున్నాడని విద్యార్థులకు పాఠాలు బోధించకుండా తన సొంత వ్యాపారాలపై మక్కువ చూపిస్తున్నడని పాఠశాల సమయంలో హస్టల్ గదిలోనే నిద్రిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుని ఫోటోలు,వీడియోలు సోషల్‌మిడియాలో వైరల్ అయ్యాయి.దీంతో విషయం తెలుసుకున్న నవాబుపేట్ ఎస్ఐ విక్రం సంఘటన స్థలంకు చేరుకొని గ్రామస్తులకు సర్దిచెప్పి ఉపాధ్యాయునిపై విచారణ జరిగేలా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.విషయం తెలుసుకున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కమలాకర్‌రెడ్డి పాఠశాలను సందర్శించి సిబ్బంది,విద్యార్థులు,గ్రామస్తుల నుండి వివరాలను సేకరించారు.స్పష్టమైన నివేదిక తయారుచేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని కమలాకర్‌రెడ్డి తెలిపారు.

## వికసిత్ భారత్ లక్ష్యం కోసం బిజెపిలో సభ్యులుగా చేరండి

**షాద్‌నగర్,సెప్టెంబరు 20 ప్రభాతవార్త, :**

బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్కా నర్సింహ్మా రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ బీజేపీ పార్టీ అని, రెండు పర్యాయాలు నరేంద్ర మోడీ ప్రధానిగా పనిచేసి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం కోసం ప్రధాని మోదీ అహర్నిషలు కష్టపడుతున్నారని, ఈ దేశాన్ని మొదటి ఆర్థిక, అభివృద్ధి చెందిన దేశంగా మన భావి తరాలు చూడాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. కావున ఆయనకు మనమంతా మద్దతుగా నిలిచి బీజేపీ సభ్యత్వాలను తీసుకోవాలని కోరారు. ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలో 60 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు అయ్యాయని, ప్రతి మండలంలో 50 వేల సభ్యత్వాలు చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మోదీ పాలన నచ్చి ప్రజలు బీజేపీ సభ్యత్వాలు అధిక సంఖ్యలో తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, మదన్ మోహన్ గుప్త, సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్, కోకన్వీనర్ మనోహర్‌రెడ్డి, వంశీకృష్ణ, యెంకనోళ్ల వెంకటేష్, యురళీ, లక్ష్మీకాంత్ రెడ్డి, మోటె శ్రీను, రుషికేష్, చెట్ల వెంకటేష్, మాణిక్యం, వివిధ మండలాల అధ్యక్షులు వెంకటేష్, రఘురాం గౌడ్, బోయ కుర్మయ్య, మహేందర్ రెడ్డి, సురేష్, కృష్ణయ్య, శ్రీశైలం, రవి నాయక్, శ్రీకాంత్, శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ సభ్యత్వాని అందజేస్తున్న లక్ష్మీ నారాయణ, నర్సింహ్మారెడ్డి

### ఘట్‌కేసర్‌లో జోనల్ క్రీడాపోటీలు ప్రారంభం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో శుక్రవారం ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని డిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో 68వ పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో టోర్నమెంట్-ఎంపికలు నిర్వహించారు. జోనల్‌స్థాయి కబడ్డీ, వాలీబాల్ నిర్వహించగా 35 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల విధ్యాధికారి రామారావు విచ్చేసి క్రీడాపోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జడ్పీబాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ రాఘవేంద్రరెడ్డి మచ్చ, ప్రిన్సిపాల్ నీతూ గుప్తా పూరి, యాజమాన్య డైరక్టర్లు సింగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, రాధికారెడ్డి, ఘట్‌కేసర్ జోనల్ కార్యదర్శి కె.శ్రీరాములు టాస్ వేసి క్రీడలను ప్రారంభించి విద్యార్థులను క్రీడా, విద్యాపరమైన ఉన్నతికి కృషి చేయాలని ప్రోత్సహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అండర్-14, అండర్-17 బాలబాలికల విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. శనివారం టోర్నమెంట్‌లో ఫైనల్ పోటీలు జరిపి విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు. జోనల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్ విజేత ఎం.కల్పనారెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. ఘట్‌కేసర్, మేడిపల్లి జోనల్ పరిధిలోని పిజికల్ డైరక్టర్లు, పిఈటి విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**షాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వీరాసింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆశోక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఉన్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**షాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

మహామ్మద్ ప్రవక్త జన్మదినం మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకుని షాబాద్ మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. షాబాద్‌లో ర్యాలీ నిర్వహించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్స్పక్టర్ కాంతారెడ్డి, ఎస్సై నవీన్‌రెడ్డి బందోబస్తు నిర్వహించారు.

### పోచారం మున్సిపల్‌లో జోరుగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు



పోచారం మున్సిపల్ 1 వ వార్డులో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తడిచెత్త, పొడిచెత్తపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ మహేశ్ కురుమ.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

పోచారం మున్సిపల్‌లోని 1, 17, తదితర వార్డుల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా శ్రమదానంతో పాటు తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. శుక్రవారం వార్డుల్లో పలుచోట్ల పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. 17 వ వార్డులోని పోచమ్మ దేవాలయం వద్ద పారిశుద్ధ పనులు చేపట్టారు.మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడలోని 1 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్ కురుమ తడి చెత్త, పొడి చెత్తను వేర్వేసి మున్సిపల్ చెత్తబండిలో వేయాలని కాలనీవాసులను కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కమిషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, శ్రీలత బుచ్చిరెడ్డి, బద్దం మమతజగన్‌మోహన్‌రెడ్డి, సుధా శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### విజిబుల్ పోలీసింగ్‌ను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విజిబుల్ పోలీసింగ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని పోలీసులకు ఆయన సూచించారు. సైకిల్‌పై పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు, సిఐ సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ బి.గురునాయుడు తదితరులున్నారు.

## 14 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత

**-ఎస్ఐ గిరి**



బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

**పెద్దేముల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:**

14 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్‌ను పట్టుకున్న సంఘటన పెద్దేముల్ పోలీసుస్టేషన్ పరిధిలో శుక్రవారంచోటుచేసుకుంది. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో పిడిఎస్ బియ్యాన్ని అక్రమ రవాణ చేస్తున్నారనేసమాచారం తెలుసుకున్న పౌరసరఫరాలశాఖ డిప్యుటి తహసిల్దార్, వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్, పెద్దేముల్ ఎస్ఐ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. టిఎస్15యుఈ9905 వాహనంలో తరలిస్తున్న 14 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ కళ్ళెం వెంకట్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇట్టి బియ్యాన్ని జహీరాబాద్‌కు చెందిన బోయిని సుభాష్‌కు అమ్మడానికి వెళుతున్నారు. కళ్ళెం వెంకట్, బోయిని సుబాష్‌పై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ రైస్‌ను తరలిస్తే చర్యలుతప్పవని హెచ్చరించారు.

## ప్రమాద నివారణకు పైవంతెనల నిర్మాణం

**కొత్తూర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**

హైదరాబాద్ అభివృద్ధి విస్తరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టిన యాచారం ఫోర్త్ సిటీకి అనుసంధానం చేస్తూ కొత్తూర్ వరకు రహదారి విస్తరణ చేపట్టాలని పెంజర్ల, కోడిచెర్ల, శేరిగూడ, భద్రాయపల్లి, సిద్దాపూర్ గ్రామాల నేతలు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను శుక్రవారం క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కొత్తూర్ మండల శివారు నుండి యాచారం మండల శివారుకు మధ్య సుమారు 30కిలోమీటర్ల దూరం ఉందని, మధ్యలో శ్రీశైలం రహదారి సైతం కలవడంతో పెంజర్ల రహదారిని విస్తరిస్తే హైదరాబాద్ దక్షిణ భాగంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. బెంగళూర్ హైవే, పెంజర్ల లో బహుళజాతి పరిశ్రమలు, సిద్దపూర్‌లో పారిశ్రామిక పార్కు, కొత్తూర్‌లో రైల్వే లైన్ అంశాలను ప్రస్తావిస్తూ రహదారి విస్తరణ అవసరాన్ని వివరించారు.

**వియూపి విస్తరించాలి....**

కొత్తూర్ నుండి షాద్‌నగర్ వరకు ఉన్న బైపాస్‌లో ప్రమాదాల నివారణకు పైవంతెనల నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పెంజర్ల, జేపీ దర్గా మేకగూడ, నందిగామ, కేశంపేట బూర్గుల బైపాస్ కూడళ్ల వద్ద పైవంతెనల నిర్మాణానికి జాతీయ రహదారుల సంస్థ ఆమోదం తెలిపిందని, పెంజర్ల బైపాస్ కూడలి వద్ద పైవంతెన కింద నాలుగు వరుసల రహదారిని తుక్కుగూడ తరహాలో నిర్మించాలని సూచించారు. కాంగ్రెస్ పాంర్టీ మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీష్, శేరిగూడ భద్రాయపల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, సీనియర్ నేత ఎల్లారం శేఖర్‌రెడ్డి, కొత్తూర్ కౌన్సిలర్ వీరమోని దేవేందర్, పెంజర్ల ఎర్రోళ్ల జగన్, యువజన కాంగ్రెస్ నేత మన్నె దేవేందర్, సిద్ధపూర్ ఖాజా, వీరమోని నరసింహ పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రియాజ్

**వికారాబాధ్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రియాజ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. పాఠకులు, విద్యార్థులు, ఉద్యోగార్థులకు పోటి పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధం అవ్వాలో సలహాలు సూచనలు చేశారు. జాబ్ కాలెండర్ ప్రకారం నోటిపికేషన్లు వస్తాయని, చక్కని ప్రణాళికతో స్కూలు పుస్తకములు, ఇంటర్ పుస్తకాలు, జనరల్ పుస్తకాలు చదవడం ద్వారా లబ్ది పొందుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రంథాలయాలలో వికారాబాద్ కేంద్ర గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, ఉద్యోగార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి పి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**మేడ్చల్, సెప్టెంబర్ 20. ప్రభాతవార్త ః**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని విస్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో రేషన్ భియ్యాన్ని తరలిస్తున్న ఆటోను పట్టుకుని అందులో ఉన్న 22 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బియ్యాన్ని తరలిస్తున్న యాదగిరిని అదుపులోకి తీసుకుని మేడ్చల్ పోలీస్‌స్టేషన్ తరలించి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధురాలిపై లైంగిక దాడి

**మేడ్చల్, సెప్టెంబర్ 20. ప్రభాతవార్త ః**

ఓ వృద్ధురాలిపై సామూహిక లైంగిక డాడికి పాల్పడిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని ఓ వృద్ధురాలు (65) ఒంటరిగా జీవిస్తున్నది. గురువారం రాత్రి తనకు అన్నం వండియ్యాలని ఆదే గ్రామానికి చెందిన వెంకట్రావు (36) అతని ఇంటికి ఆమెను తీసుకెళ్లాడు. ఈ క్రమంలో అతని ఇంట్లో ఆమెకు మద్యం తాగించి ఆమెపై వెంకట్రావుతో పాటు మరో ఇద్దరు సామూహిక హత్యచారానికి పాల్పడ్డారు. ఈ విషయం శుక్రవారం స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టి వెంకట్రావును అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పరీక్షల నిమిత్తం వృద్ధురాలిని 108 వాహనంలో ప్రభత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయం లో పోలీసులు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

### గణేశ్ ఊరేగింపులో డీజే నిర్వహకునిపై కత్తితో దాడి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** వినాయక ఊరేగింపులో డీజే నిర్వహకునిపై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌లో గురువారం రాత్రి డైమండ్ యూత్ సభ్యులు గణేశ్ నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా వినాయక ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా డీజే ఆపరేటర్‌గా వ్యవహరిస్తున్న సాయి అలియాస్ మోక్షయాదవ్‌ను అతని భామ్మర్ది మహేశ్ అలియాస్ మహేందర్ వచ్చి కత్తితో పొడిచాడు. దీంతో రక్తగాయం కాగా అతన్ని కీసరలోని నితిన్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. వైద్యులు సాయి పొట్టబాగంలో 4 కుట్లు వేసి తగిన చికిత్సచేసి ఇంటికి పంపించారు. విచారణ జరిపిన పోలీసులు కత్తితో దాడికి పాల్పడిన మహేందర్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు జరుపుతున్నారు. బాధితుడు సాయి భార్య మానస ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడు మహేందర్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మానస తన తల్లిదండ్రులకు, అన్నదమ్ములకు ఇష్టం లేకుండా సాయిని ప్రేమ వివాహం చేసుకోవడంతోనే మహేందర్ తన భావ సాయిపై హత్యాయత్నం చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## ఆర్టీసికి ప్రయాణికులు అతి ముఖ్యం : బీమ్‌రెడ్డి

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
ఆర్టీసిపై ప్రయాణికులకు నమ్మకం కలిగే విధంగా విధులు నిర్వహిస్తూ సంస్థ లాభాల బాటలో నడిపించేందుకు అత్యధిక ఎర్నింగ్ తెచ్చేందుకు డ్రైవర్లు పోటీ పడాలని సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ఎం. బీమ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ డిపోలో నిర్వహించిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఆర్టీసి సంస్థకు ప్రయాణికుడు అతి ముఖ్యమైన వ్యక్తిగా భావించాలన్నారు. వివిధ దేశాలకు వెళ్లే ప్రయాణికులకు నమ్మకం కలిగే విధంగా సమయ పాలన పాటిస్తూ బస్ సర్వీస్‌లను నడపాలన్నారు. డబ్బుకంటే టైం వాల్యూ ఎంతో ముఖ్యమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రమంతా ఎల క్ట్రిక్ బస్‌లను నడిపించేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. బస్ డ్రైవర్లు వివిధ పాయింట్ల వద్ద విధులు నిర్వహించే సూపర్‌వైజర్లు ప్రయాణికులతో క్రమశిక్షణతో వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ డిపో మేనేజర్ డి.సుధాకర్ రావ్, అసిస్టెంట్ మేనజర్ ట్రాఫిక్ శ్రీపతి క్రిష్ణ,ఎయిర్‌పోర్ట్ ఇన్‌ఛార్జి బల్‌దేవ్, ఎలక్ట్రిక్ బస్‌ల ఇన్‌ఛార్జి వినేస్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని రాణిగంజ్, కుషాయి గూడ, హకీంపేట్, మేడ్చెల్, చెంగిచెర్ల, డిపోలలో ఆర్టీసి ఉద్యోగులకు ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహిం చినట్లు డిప్యూటీ ఆర్.ఎం.బీమ్‌రెడ్డి తెలిపారు.

## ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల సమస్యలు పరిష్కరిస్తా : ఎమ్మెల్యే తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
ప్రైవేట్ స్కూల్స్ యామాన్యాలు ఎదురొ ్కంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని హైదరాబాద్ జిల్లా గుర్తింపు పొందిన స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన దృష్టి ్కి తెచ్చారు. హైదరాబాద్ జిల్లాలో 1500 ప్రైవేట్ స్కూల్స్ ఉన్నాయని, వాటిలో 2.60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని ఆయన దృష్టికి తెచ్చారు. తన దృష్ ్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎం.ఏ.అధ్యక్షులు ఉమా మహేశ్వర్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అహ్మద్, ఉపాధ్యక్షులు పవన్, సుధాకర్,ప్రశాంత్,శ్రీకాంత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** మహ్మద్ ప్రవక్త జన్మదినం ముస్లిం మైనార్టీలకు విలువైన పండుగ అని అధ్యాత్మికతతో ముడిపడి ఉంటుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం రాత్రి 1వ వార్డు బోయిన్‌పల్లి పెన్షన్‌లైన్‌లో ముస్లిం మైనార్టీలు నిర్వహించిన మిలాద్ ఉన్‌నబీ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ జెండా, ఇంతెజామియా కమిటీ ప్రతినిధులు జాఫర్ హుస్సేన్, షిరాజ్, అబ్దుల్ ఖలీల్, షాజీద్, మౌలా, షిరాజ్, చౌకత్ తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ షాపింగ్ యజమానులు సకాలంలో అద్దెలు చెల్లించాలి : ఎస్టేట్ అధికారి ఇంద్రసేన్

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ఎసికింద్రాబాద్‌జోన్ పరిధిలో ఉన్న జిహెచ్ఎంసి షాపింగ్ సముదాయాల నిర్వాహకులు సకాలంలో అద్దెలు చెల్లించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ జోనల్ ఎస్టేట్ అధికారి హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బేగంపేట్ పరిధిలో బుద్ధభవన్, పాటి గడ్డ, రాంగోపాల్‌పేట్, సజ్జన్‌లాల్ స్ట్రీట్ చిలుకలగూడ, బన్సీలాల్‌పేట్, సతాఫల్ మండి, వెస్ట్ మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లోని మున్సిపల్ షాపింగ్‌లలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న కిరాయి దారులు సకాలంలో అద్దెలు చెల్లించాలన్నారు. గత 20 సంవత్సరాల నుంచి అద్దెలు చెల్లించని వారికి నోటీస్‌లు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అద్దె బకాయిలు చెల్లించలేని షాపులను జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకొని ఓపెన్ టెండర్లు వేస్తామన్నారు. ఇప్పటికైనా కిరాయిదారులు పెండింగ్ అద్దె బకాయిలను చెల్లించాలన్నారు.

### స్పోర్ట్స్‌స్కూల్‌కు ఎంపికైన జాశ్వికను అభినందించిన జంపన

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లికి చెందిన మీసాల ఎల్లేశ్ సుప్రజలకు చెందిన కుమార్తె జాశ్విక హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతి క్రీడా పాఠశాలకు ఎంపికైనందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి చదువుతో క్రీడలను ప్రోత్సహి స్తున్నారన్నారు. ఎస్సీ కులానికి చెందిన జాశ్విక గత జూలై 11,12 తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైంది.

### సిఎం సహాయనిధికి రూ.5 లక్షల విరాళం

**సైఫాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో నష్టపోయిన బాధితుల సహాయార్థం తన వంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ 5 లక్షల రూపాయల విరాళం అందజేసింది. ఈ మేరకు శుక్రవారం సిఎం నివాసంలో రేవంత్‌రెడ్డిని అసోసియేషన్ అధ్యక్షుడు కె.నర్సింగ్‌రావు, కార్యదర్శి పి.గోపాల్, కోశాధికారి హుస్సేన్‌వల్లి, సీనియర్ సభ్యుడు ఎం.దయాకర్‌రెడ్డి కలిసి 5 లక్షల చెక్కును అందజేశారు.

### గుండెపోటుతో కానిస్టేబుల్ సాయికుమార్ మృతి

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
బోరబండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వమిస్తున్న సాయికుమార్(40) శుక్రవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. గురువారం నైట్ డ్యూటీ చేసి శుక్రవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్ళగా గుండెల్లో నొప్పి రావడంతో అతని బావమరిది ఆసుపత్రికి తీసుకువెళ్ళాడు. అమీర్‌పేటలోని ప్రవేటు ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అప్పటికే అతను మృతి చెందాడని డాక్టర్లు దృవీకరించారు. 2010 బ్యాచుకు చెందిన సాయికుమార్‌కు భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. అదేవిధంగా భార్య ప్రస్తుతం గర్భవతిగా ఉన్నది. అతని మృత్యువార్త తెలుసుకుని కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్రాంతికి గురయ్యారు. పలువురు రాజకీయ నాయకులు, అతని మిత్రులు సాయికుమార్‌కు నివాళులు అర్పించారు. బోరబండ సిఐ వీరేశఖర్, సాయికుమార్ ఇంటికి వెళ్ళి నివాళులు అర్పించారు.

# గౌలిదొడ్డి గురుకుల కళాశాల ముందు తల్లిదండ్రుల ఆందోళన

**గచ్చిబౌలి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త**
గౌలిదొడ్డి గుకురుల కళాశాలలో కాంట్రాక్టు ఉపాధ్యాయులను పాత వారినే కొనసాగించాలని, సిబ్బందికి వేతనాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం మరియు పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండల పరిధిలోని గౌలిదొడ్డి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ముందు తల్లిదండ్రులు ఆందోళన కొనసాగించారు. విద్యార్థుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని, ఉపాధ్యాయులను తొలగించడం, ఉత్తమ ఉపాధ్యాయులను విద్యా సంవత్సరం మధ్యలో మార్చడం కారణంగా విద్యార్థుల చదువుకు ఇబ్బంది కలుగుతుందని వాపోయారు. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ గౌలిదొడ్డిలోని సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల చదువుల్లో ఉత్తమంగా ఉండేదని, కానీ నేడు విద్యార్థుల చదువులు ఆగమ్యగోచరంగా మారాయన్నారు. గౌలిదొడ్డి కళాశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పలువురిని బదిలీ చేయడంతో పాటు కాంట్రాక్టు పద్దతిలో 8 సంవత్సరాలుగా కొనసాగుతున్న సబ్జెక్ట్ టూ అసోసియేట్స్‌ను తొలగించారన్నారు. వారి స్థానంలో వచ్చిన కొత్తవారికి కనీస అవగాహన లేకుండా పోవడంతో విద్యార్థులు చదువుల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీలను, సబ్జెక్ట్ టూ అసోసియేట్స్‌ను సైతం పాతవారినే యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉపాధ్యాయులకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం వేధిస్తుందని వాపోయారు. బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు, ప్రొవిజన్ కాంట్రాక్టు వారికి సకాలంలో బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల తొలగింపుపై గతకొన్ని రోజుల క్రితం విద్యార్థులు ఆందోళన చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తు, విద్యా సంవత్సరం మధ్యలో సిబ్బంది తొలగింపు, బదిలీలు చేపడితే ఈ ప్రభావం విద్యార్థుల చదువుల మీద పడుతుందన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తున్న విద్యార్థులను కళాశాల ఉన్నతాధికారులు టార్గెట్ చేస్తున్నారని, తమ పిల్లలకు ఏమైనా జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గౌలిదొడ్డి కళాశాల సమస్యలు పరిష్కరించకపోతే తల్లిదండ్రుల ఆధ్వర్యంలో ఆందోళనను ఉద ృతం చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కళాశాల ఆవరణ లో ఆందోళన చేపట్టేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకున్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు.




గురుకుల కళాశాల ముందు ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు

# 22, 23 తేదీలలో కొత్తగూడెంలో ఆటో, క్యాబ్ డ్రైవర్స్ మహాసభలు

**సైఫాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
ఈ నెల 22, 23 తేదీలలో కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మహాసభలను డ్రైవర్లు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం సత్య నారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటియుసి హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎస్.అశోక్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్.జంగయ్యలతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ మహాసభలలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 3000 మంది ప్రతినిధులు హాజరవుతారని, 22వ తేదీన కొత్తగూడెంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుందని, అనంతరం ప్రతినిధుల సభ జరుగుతుందని బి.వెంకటేశం తెలిపారు. ఈ ప్రారంభసభలో సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, అలాగే ఏఐటియుసి జాతీయ నాయకులు వి.ఎస్.బోస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంత్, సిపిఐ కొత్తగూడెం కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా విశిష్ట అతిథులుగా పాల్గొంటారని ఆయన వివరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలలో అనేక అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేసి, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని బి.వెంకటేశం చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎ.బిక్షపతియాదవ్, జి.ఇంద్రసేన, ఎండి జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బి.వెంకటేశం

# చెరువులు, కుంటలు కబ్జా కాకుండా చూడాలని వినతి



మొట్ట సాయికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గంగపుత్రులు.

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :**
రాజేందర్‌నగర్‌లోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండా చూడడంతో పాటు కబ్జా అయినటువంటి వాటిని వెంటనే తొలగించాలని కోరుతూ శుక్రవారం ప్రాథమిక మత్స్య సహకార సంఘం సబ్జిమండి అధ్యక్షులు కట్ట లింగం ఆధ్వర్యంలో తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజేందర్‌నగర్‌లోని అనేక చెరువులు, కుంటలు కబ్జాకు గురికావడంతో నీరు నిల్వ ఉండడం లేదన్నారు. దీంతో మా జీవనోపాది అయినటువంటి చేపలుపట్టే వృత్తి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం చెరువులు, కుంటలలోని పూడిక తీయడానికి మిషన్ భగీరథ ద్వార 37.10 లక్షలను విడుదల చేసిందని గుర్తు చేశారు. పూడిక తీసినటువంటి మట్టిని ఎక్కడ వేయాలో అర్థంకాక కాంట్రాక్టర్‌లు పూడిక తీయలేదని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం చెరువులు, కుంటలపై దృష్టి సారించి పూడిక తీయడంతో పాటు కబ్జాల నుంచి రక్షించాలని కోరారు. ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ..చెరువులు, కుంటలు కబ్జా కాకుండ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. చేపలు పట్టే వృత్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత గంగపుత్రులపై ఉందన్నారు.

**హైడ్రా కమీషనర్‌కు వినతి.**

రాజేందర్‌నగర్‌లోని చెరువులు, కుంటలతో పాటు గండిపేట ఉస్మాన్‌సాగర్ మరియు హిమాయత్‌సాగర్ దిగువన ఉన్నటువంటి పురానాపూల్ వరకు చేపలు పట్టేందుకు మాకు అవకాశం ఉందన్నారు. రాజేందర్‌నగర్‌లోని అగ్రిబయో డైవర్సిటీ పార్కులో ప్రేమాపతిపేట్ పెద్ద చెరువు 110 ఎకరాలు ఉన్నదని గుర్తు చేశారు. ఈ చెరువులను ప్రెస్టేజ్ గ్రూప్ ఆఫ్ కంపెనీ వారు కబ్జా చేశారని, దీంతో మేము చేపలు పట్టుకునేందుకు వీలులేకుండా పోయిందన్నారు. కబ్జా విషయంపై గత ప్రభుత్వాలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పకైనా ప్రభుత్వం చొరవతీసుకొని ప్రేమాపతిపేట్ పెద్ద చెరువులు కబ్జా చెరనుంచి కాపాడాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం ఉపాధ్యక్షులు మంగిలిపల్లి బాలనర్సిహ్మ, ప్రధాన కార్యదర్శి మురారి రాంబాబు, కోశాధికారి చెర్క బాబు, సభ్యులు గుడమని అభిమన్యు, కుదుముల కుమార్, కట్ట స్వామి చెర్క అరవింద్ కుమార్, బాధ రమేష్‌లు ఉన్నారు.

### అసంఘటిత కార్మికులను ప్రభుత్వం అదుకోవాలి :ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
నేటి ప్రపంచీకరణ, కంప్యూటర్ యుగంలో చేతి వృత్తులు పూర్తిగా దెబ్బతిని అసంఘటిత కార్మికుల బ్రతుకులు దారుణంగా మారాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అదుకోవాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అదుకోవాలని డిమాండ్ చేశారు. తరతరాలు బిసిలు చేతి వృత్తులు, కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తూ అసంఘటి కార్మికులుగా కొనసాగుతున్నారని, ఈ తరుణంలో వచ్చిన ప్రపంచీకరణ, కంప్యూటర్‌తో వారి వృత్తులు దెబ్బతినడంతో వారి బ్రతుకులు భారంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నాడిక్కడ బిసి సంక్షేమ సంఘం అసంఘటిత కార్మిక సంఘం అధ్యక్షుడిగా చిక్కుడు బాలయ్యముదిరాజ్‌ను నియమించి, నియామకపత్రం అందించిన సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం బిసిలకు రుణాలు ఇస్తామని ప్రకటించడంతో బిసి, కుల వృత్తిదారులు 5 లక్షల 70 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారని, ప్రభుత్వం రుణాలు మంజూరు చేయకుండా మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం సరికొత్త ప్రణాళికలను రూపొందించి అదుకోవాలని కోరారు. బాలయ్య ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది అసంఘటిత కార్మికులు ఉన్నారని వారి సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి, చైతన్యవంతం చేసి డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తామన్నారు.

### భారతీయ సంస్కృతి కళలను పరిరక్షించాలి

**-రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ**

**నాంపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే సంగీతం, నృత్యం, జానపద, లలిత తదితర కళలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.లక్ష్మీనారాయణ అన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ, నవ్య నాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరుగుతున్న 49వ జాతీయస్థాయి అకిల భారత సంగీత నృత్య పోటీ ప్రదర్శనలను జస్టిస్ జ్యోతి వెలిగించి లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. అనేక శతాబ్దాలుగా భారతీయ సంస్కృతి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉందన్నారు. కారణం మన సాంస్కృతిక మూలాలేనని స్పష్టం చేశారు. మారుతున్న కాలంలో యువతకు పాశ్చాత్య సంస్కృతి, జీవనవిధానం, పోకడలపై వ్యామోహం పెరుగుతోందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇలాంటి దుస్థితిలో నవ్యనాటక సమితి గత 66 సంవత్సరాలు చేసిన సాంస్కృతిక, కళా సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాస్, పదాల బిక్షపతి, జి.వసుంధర, ఎ.రజిత్‌కుమార్, సంస్థ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, వి.విజయకుమార్, ఆర్.ఎన్.సుధారాణి, మధుమతి కులకర్ణి, స్నేహారాంచందర్, ఎం.లక్ష్మీమానస తదితరులు పాల్గొని మాట్లాడారు.

### వైసిపి అరాచకాలకు ప్రత్యక్ష నిదర్శనం తిరుపతి లడ్డూ

**టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైసీపీ చేసిన అరాచకాలకు ప్రత్యక్ష నిదర్శనం తిరుపతి లడ్డూ అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ధ్వజమెత్తారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం తయారీలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేపనూనె ఉన్నాయని గుజరాత్‌కు చెందిన సంస్థ రిపోర్ట్‌లో తేలిందని, తిరుపతి పవిత్రతను మంట గలిపి, ఇటువంటి దారుణాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గతంలో లడ్డూ నాణ్యత, రుచిలో లోపాలున్నాయని భక్తులు ఫిర్యాదు చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. అప్పటి అధికార పార్టీ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి ఇంతటి దౌర్భాగ్యానికి పాల్పడ్డారని, దీనిపై సీబీఐ విచారణకు ఆదేశించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, సురేష్, సుక్రవేది పాల్గొన్నారు.

### అధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు

**-ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**



భట్టివిక్రమార్కకు ప్రసాదం అందజేస్తున్న సంపత్‌కుమార్, సందీప్‌రెడ్డి, చాణిక్య, కె.కార్తీక్ రెడ్డి తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:**
గణపతి ఆశీర్వాదంతో రాష్ట్రంశాంతి సౌఖ్యాలతో సుబిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో మార్పు వస్తుందని , మానవ సేవే మాధవ సేవ అనే సూక్తితో స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్ ఇసామియా బజార్‌లో జైంతోషిమాత ఫ్రెండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద పూజలందుకున్న లడ్డూ ప్రసాదాన్ని కమిటీ సభ్యులు మురికి సంపత్‌కుమార్, సందీప్‌రెడ్డి, చాణిక్య, కె.కార్తీక్ రెడ్డి తదితరులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి అందజేశారు. ఈసందర్బంగా భట్టి విమార్క స్పందిస్తూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఏటా రాష్ట్ర ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించడం, ఇందులో యువత కీలక పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. అలాగే పేదలకు అన్నదానం, రక్తదాన శిభిరాలు తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజ అభ్యున్నతికి పాటుపడాలన్నారు. దేవుళ్ల లో మొదటిపూజలందుకునే గణనాథుని కరుణ కటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని, ఇదేవిధంగా ప్రతిఏటా గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా శాంతి యుతంగా నిర్వహించుకోవాలన్నారు.

### విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**
వంశీ వేగేశ్న ఆశ్రమం ఆవరణలో అమరగాయకుడు ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్(గిఫ్ట్) వంశీ ఇంటర్నేషనల్ అధినేత డాక్టర్ వంశీ రామరాజు నిర్వాహణలో శుక్రవారం విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలలో శుక్రవారం ప్రముఖ గాయనీ గాయకులు 'స్వర నీరాజనం' కార్యక్రమంలో అద్భుతంగా గానం చేశారు. ఘంటసాల, సుశీల ఇతర గాయనీమణులతో అక్కినేని నాగేశ్వరరావు సినిమాలలో పాడిన పాటలు నేటితరం గాయకులు కామేశ్, రవికుమార్, శ్రీహరిరావు, వినయ్‌బాబు, ఇందు, నయన, లలిత, శ్రీనివాస్‌లు మధురంగా గానం చేశారు. కార్యక్రమానికి సుధామయి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. డాక్టర్ వంశీ రామరాజు మాట్లాడుతూ అక్కినేనితో తనకు నలభై ఏళ్ళ అనుబంధం ఉందని గుర్తు చేశారు. సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞశర్మ, ట్రస్టీ సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

### ఎక్సయిజ్ శాఖపై అరికో కేఫ్ ఆరోపణలు అబద్ధం..నిరాధారం..

**వాస్తవంగా జరిగిన వాట్సప్ సంభాషణ విడుదల చేసిన ఎక్సయిజ్ శాఖ..**

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్‌లోని అరికో కేఫ్‌పై ఈనెల 5 వ తేదీన ఎక్సయిజ్ పోలీసులు దాడిచేసి ఐస్‌క్రీంలో విస్కీ కలిపి అమ్ముతున్నారనే ఆరోపణలపై దాడి చేసిన విషయం విదితమే. ఈ నేపధ్యంలో కేఫ్ యాజమాన్యం ఎక్సయిజ్ అధికారులు దాడి జరిపిన పదిరోజుల తర్వాత పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఎక్సయిజ్ అధికారులు తమను లంచం డిమాండ్ చేశారని ఆరోపించారు. ఎక్సయిజ్ అధికారులే తమ సిబ్బందిని బెదిరించి ఐస్‌క్రీంలో విస్కీ కలిపించారని వారు ఆరోపించారు. దీంతో శుక్రవారం ఎక్సయిజ్ అధికారులకు కేఫ్ సిబ్బందికి జరిగిన వాట్సప్ సంభాషణలను ఎక్సయిజ్ పోలీసులు విడుదల చేశారు. తమకు విశ్వసనీయ సమాచారం వచ్చిన మేరకే తాము ఆపరేషన్ నిర్వహించి పక్కా ఆధారాలతో వారిని పట్టుకోవడం జరిగిందని అధికారులు వివరించారు. అరికో కేఫ్ యాజమాన్యం చేసిన ఆరోపణలు తప్పని నిరూపించడానికే ఈ వివరాలు వెల్లడించడం జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు.

### రాంగ్‌రూట్‌లో వస్తున్న వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్..

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**
రాంగ్‌రూట్‌లో వస్తున్న వాహనదారులపై పంజగుట్ట, ఎస్ఆర్‌నగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు రెండు గంటలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఒకే సమయంలో ఈ నాలుగు పోలీసు స్టేషన్‌ల ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరి ప్రసాద్ నేతృత్వంలో వాహనదారుల కదలికలపై పూర్తి నిఘా పెట్టారు. ఈ సందర్భంగా వెస్ట్‌జోన్ ఏసీపీ హరిప్రసాద్ మాట్లాడుతూ రాంగ్‌రూట్‌లో వస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న వాహనదారులను పటున్టకోవడమే కాకుండా ఆయా వాహనాలను తాత్కాలికంగా సీజ్‌చేసి ఆయా పోలీసు స్టేషన్‌లకు తరలించినట్లు తెలిపారు. పట్టుబడ్డ వాహనం తరలించడానికి అయ్యే క్రేన్ ఖర్చులను కూడా వాహనదారులనుంచే వసూలు చేశారు. అదేవిధంగా హెల్మెట్‌లేకపోవడం, నంబర్ ప్లేట్ లేకపోవడంతో పాటు వాహనదారులు రకరకాలుగా నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించి వారికి కూడా ఛలాన్‌లు విధించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 200 మందికి పైగా వాహనదారులు పట్టుబడ్డారు. వీరికి ఏసీపీ హంరిప్రసాద్ ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు. మీరు కొద్ది దూరానికే రాంగ్‌రూట్‌ను ఎంచుకోవడం వల్ల నిజాయితీగా వాహనాలు నడిపేవారు ప్రమాదాల బారిన పడుతున్నారని, మరోసారి రాంగ్‌రూట్‌లో రావడానికి ప్రయత్నించవద్దని వాహనదారులకు ఉద్బోదచేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో నాలుగు ఏపోలీసు స్టేషన్‌ల సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలపై అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 9(ప్రభాతవార్త):**
గణేష్ పండుగ సందర్భంగా పదకొండు రోజుల పాటు ఖైరతాబాద్ గణేష్ వద్దకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ సమయంలో కొందరు ఆకతాయిలు భహిరంగ ప్రదేశాల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ఇంకా అనేక రకాల పనులు చేసినట్లు గుర్తించిన షీటీమ్ పోలీసులు స్వయంగా, టెక్నాలజీ సహాయంతో వారిపై కేసులు నమోదు చేశారు. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం పరిసర ప్రాంతాలు, ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్డుతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో ఈ విధంగా 996 మంది పట్టు బడ్డారని డిప్యూటీ కమీషనర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. వీరిలో కొంతమందిని వారి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని, మరికొందరిపై కేసులు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు.

### జూబ్లీహిల్స్‌లో ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ పై పెద్దఎత్తున ఫిర్యాదులు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్‌లో ఓ సాఫ్ట్‌వేర్ సంస్థపై పెద్దఎత్తున ఉద్యోగులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల ప్రకారం జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్ పరిధిలోగల రైజింగ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రాజెక్ట్‌లున్నాయని చెప్పి పెద్దఎత్తున ఉద్యోగులను చేర్చుకున్నట్లు తెలిసింది. ఉద్యోగంలో చేరే సమయంలో వారివద్ద నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశారు. తీరా శాలరీ ఇచ్చే సందర్భంలో పలువురు ఉద్యోగులను ఉద్యోగం నుండి తీసేసినట్టు సమాచారం. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారని సమాచారం. కాగా ఈ విషయమై జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌ను వివరణ కోరగా కేవలం ఐదుమంది మాత్రమే ఫిర్యాదులు ఇచ్చారని, విచారణ జరుపుతున్నామని వివరించారు. కాగా పోలీసులు సంస్థ అధినేతను పోలీసు స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు.

### నూతన రోడ్ల నిర్మాణం గురించి అధికారులతో సమావేశం..

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**
జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నూతన రోడ్ల నిర్మాణం, వాటి అంచనా వ్యయంపై జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశమయ్యారు. ఇందిరానగర్‌లోని వీధినంబర్2,3 అదేవిధంగా ఫిలింనగర్‌లోని వినాయకనగర్,పటేల్‌నగర్, భరత్‌సింగ్ కాలనీ, జ్ఞానీజైల్‌సింగ్‌నగర్,మాగటికాలనీ, రోడ్డునంబర్9 అంబేద్కర్‌నగర్, బాలిరెడ్డినగర్ తదితర బస్తీలలో నిర్మించాల్సిన రోడ్లకు సంబంధించి ఎస్టిమేషన్ కాపీలను రెడీ చేశారు. ఈ నూతన రోడ్ల నిర్మాణంతో పాటు పెండింగ్‌లో ఉన్న రోడ్ల గురించి జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో జీహెచ్ఎంసీ ఈఈ విజయకుమార్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

### గాంధీభవన్‌కు భారీగా తరలిన కాంగ్రెస్ కార్యకర్తలు..

**పంజగుట్ట, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**
తెలంగాణ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన బి.మహేష్ కుమార్ గౌడ్‌ను శుక్రవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.విజయారెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఖైరతాబాద్ నుండి కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్ళి ఘనంగా సన్మానించారు. ఖైరతాబాద్ నుండి గాంధీ భవన్‌కు ర్యాలీగా తరలివెళ్లిన కార్యకర్తలను విజయారెడ్డి మహేష్‌కుమార్ గౌడ్‌కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందేలా చూడాలని, ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.

### జలవిహార్ అక్రమణలపై చర్యలు హైడ్రా చర్యలు తీసుకోవాలి



మీడియాతో మాట్లాడుతున్న యుగేందర్‌గౌడ్

**సైఫాబాద్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** హుస్సేన్‌సాగర్‌ను కబ్జాచేసి అక్రమ నిర్మాణాలను చేపట్టిన జలవిహార్ నిర్వాహకులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బిజి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన జెఎసి ప్రతినిధి బృందంతో కలిసి జలవిహార్ అవరణలోని అక్రమ కట్టడాలను పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హుస్సేన్‌సాగర్ పరిసర ప్రాంతాలలో శాశ్వత నిర్మాణాలు చేపట్టరాదని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికి జలవిహార్ నిర్వాహకులు వాటిని అతిక్రమించి యదేచ్ఛగా శాశ్వత నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. వాటిని వెంటనే కూల్చివేయాలని హైడ్రాను కోరారు. నిర్వాహకులు అక్రమణలతోపాటు కొన్ని కోట్ల రూపాయలు పన్నులు కూడా ప్రభుత్వానికి ఎగగొట్టారని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుగూ పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్న జలవిహార్ నిర్వాహకులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు సురేందర్‌గౌడ్, నగేష్, మల్లేష్, హరేందర్, వీరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

### 5వ వార్డు గాంధీ నగర్‌లో బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్సీ

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డు గాంధీ నగర్‌లో నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ రామ్‌చందర్ రావ్ ముఖ్య అతిధిగా హాజరై ఇంటింటికి వెళ్లి ఆన్‌లైన్ ద్వారా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయ్ యాదవ్, సతీష్ కుమార్,టోపి శంకర్,అసెంబ్లీ కన్వీనర్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న నాగారం గ్రామ ప్రజలు, బిజెపి నాయకులు తదితరులు

## పటాన్‌చెరుకు ఆర్టీసీ బస్సులు నడపాలని ఆందోళన

**నర్సాపూర్, సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** నర్సాపూర్ నుండి పటాన్‌చెరుకు ఆర్టీసి బస్సులను నడపాలని హత్నూర మండలం నాగారం గ్రామ ప్రజలు నర్సాపూర్ బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టి రోడ్డు పై భైఠాయించి ధర్నా నిర్వహించారు. దర్నాకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళీ యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్, జిల్లా బిజెపి ప్రదాన కార్యదర్శి గోడ రాజెందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారవు, బిజెవైఎం ప్రదాన కార్యదర్శి భరత్‌రామ్ మద్దతు పలికారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరుకు బస్సులు నడపకపోవడంతో ప్రజలు ఎక్కడికైనా వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆపద సమయాల్లో ఆసుపత్రులకు వెళ్లాలంటే నరకయాతనలు అనుభవిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా నర్సాపూర్ ఆర్టీసి డిపో నుండి పటాన్‌చెరుకు బస్సులను నడపాలని కోరుతూ రూట్లోగల గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని వారు కోరారు. పటాన్‌చెరు కు ఆర్టీసి బస్‌ను నడిపెంత వరకు ఈ గ్రామాల ప్రజలకు అండగా ఉండి ఈ రూట్లో ఆర్టీసి బస్సును నడిపించేంత వరకు పోరాటం చేస్తామని బిజెపి నాయకులు స్పష్టం చేశారు. ఆర్టీసి అదికారులు వచ్చి మీ రూట్లో బస్సులను నడిపించేదుకు చర్యలు తీసుకుటామని వారు తెలిపారు. దీంతో వారు శాంతించారు.

## ఎంపి, ఎమ్మెల్యేలకు ఘనంగా సన్మానం



ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణఖేడ్ టౌన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలను శుక్రవారం నారాయణఖేడ్‌లో ఘనంగా సన్మానించారు. జిల్లా అభివృద్ధి కో-ఆర్డినేషన్, మానిటరింగ్ కమిటి సభ్యులుగా నియమితులైన ప్రకాష్ రాథోడ్ ఎంపి, ఎమ్మెల్యేలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో గిజన నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నాలాను పరిశీలించిన కార్పొరేటర్ పుష్పనగేష్



నాలాను పరిశీస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్, జ్యోతినగర్ కాలనీల మధ్యలో 95 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నాలా పనులను శుక్రవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. నిర్మాణ పనులు నిణ్యతగా పూర్తిచేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు. ఓపెన్ డ్రైన్ పూర్తి అయిన వెంటనే సీసీ రోడ్డు నిర్మించి సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామి చేశారు. కార్యక్రమంలో శేషరెడ్డి, పవన్, ఖలీం, సిఎం మల్లేష్, లక్ష్మణ్, సత్యనారాయణ, కిరణ్ గౌడ్, శ్రీహరి, ఉర్మిళ తదితరులు పాల్గొన్నారు.

## బదలీ అయిన ఉపాధ్యాయుకలు ఘనంగా వీడ్కోలు



బదిలీ అయిన వారిని సన్మానించి వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**రామచంద్రాపురం, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్‌గా, ఉపాధ్యాయులుగా విదులు నిర్వహించి బదిలీపై వెళుతున్న వారిని విద్యార్థులు, పోషకులు శుక్రవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా సేవలు అందించిన రామ్ ప్రసాద్, 18 మంది ఉపాధ్యాయులు రాష్ట్రంలోని ఆయా మోడల్ స్కూల్ లకు బదిలీ అయ్యారు. బదిలీ అయిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి ఘనంగా వీడ్కోలు పలికారు.

## కరీంనగర్ బదిరుల పాఠశాల చైర్మన్‌గా చంద్రం బాబాగౌడ్

**పాపన్నపేట, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** కరీంనగర్ బదిరుల పాఠశాల చైర్మన్‌గా మెదక్ జిల్లా పాపన్నపేట మండలం పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన చంద్రం బాబాగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కమల పేర్కొన్నారు. వైస్ చైర్మన్‌గా శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా రజిత, సంయుక్త కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారిగా రాజేష్ కుమార్‌లు ఎంపికైనట్లు వివరించారు. ఇదిలా ఉండగా కన్వీనర్‌గా ప్రిన్సిపాల్ కమల వ్యవహరిచనున్నారు.

## గృహ కార్మిక హక్కులపై అవగాహన

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** మేద్వాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెద్వాన్ కార్యాలయంలో మానఫోర్ట్ సోషల్ ఇన్‌సిట్యూట్ వారి సహకారంతో సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లలో పని చేస్తున్న గృహ కార్మిక సంఘాలల అధ్యక్ష, కార్యదర్శులకు కెపాసిటీ బిల్డింగ్ అండ్ లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం గృహ కార్మికులకు నాయకత్వ లక్షణాలు, గృహ కార్మిక హక్కులపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 53 మంది గృహ కార్మిక సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, మెద్వాన్ కో-ఆర్డినేటర్ పి స్వప్న, ఆఫస్ అమదయ ముస్తఫా పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం : అంజమ్మ

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** గర్భిణీలు పౌష్టికాహారం తినడం వల్ల వారికి పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధి ధర్పల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలకు,గర్భిణీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పద్మ, తదితరు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరారమర్శ

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 20,ప్రభాతవార్త:** మండల పరిది జంగరాయి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తల్లి లక్ష్మమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆదివారం నాడు మరణించింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని శుక్రవారం నాడు పరామర్శించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కులగణన వెంటనే చేపట్టాలి

### ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి... కలెక్టరేట్ ముట్టడిలో ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కులగణన వెంటనే చేపట్టాలని అలాగే విద్యార్థులకు ఫీజుల రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఛలో కలెక్టరేట్‌లో భాగంగా హైదరాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8నెలలు గడుస్తున్నా ఇంతవరకు కులగణన చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిసిల రిజర్వేషన్లను పెంచాలన్నారు. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ నేతలు ధిక్కరిస్తారా అని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా పంచాయితీ రాజ్ మున్సిపల్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలన్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న ఆర్.కృష్ణయ్య, సత్యనారాయణ, నీలవెంకటేష్, రామకృష్ణ తదితరులు

మరోవైపు విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ప్రభు త్యాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడితే సహించేది లేదని వెంటనే ఫీజుల రియంబర్స్‌మెంటన చెల్లించాలని లేనిపక్షంలో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, జిల్లపల్లి అంజి, సతీష్, పృథ్వీగౌడ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

**నిజాంపేట్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** నేడు ఉదయం నేచర్ సిటీ విల్లాస్, సారెగూడెం రోడ్, కింగ్స్‌బార్ రోడ్, శ్రీవేద స్కూల్, రాజరాజ లక్ష్మీ కాలనీ, బాలాజీ ఎన్‌క్లేవ్ ఫీడర్‌లో ఎన్‌రిచ్ బొల్లారం సబ్‌స్టేషన్ నుండి మధ్యాహ్నం 3 గంటల నుండి 4:30 గంటల వరకు బాలాజీ వెంచర్, ప్రణీత్ జెమ్స్, కోటక్ నిర్మాణం, ఆంధ్రా బ్యాంక్ వెనుకవైపు, సివిఆరన నిర్మాణం ఖాజీపల్లి రోడ్, కోకాకోలా ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు డిఆర్‌కె ఇంజనీరింగ్ కళాశాల, కెఎల్ విశ్వవిద్యాలయం, డాలర్ డ్రీమ్స్, సింహపురి కాలనీ, గోకుల్ బృందావనం, నెస్ట్ విల్లాస్, ఎస్‌బిఐ కాలనీ, మల్లంపేట ఫీడర్‌లో మధ్యాహ్నం 1:30గంటల నుండి 3 గంటల వరకు మల్లంపేట గ్రామం, డ్రీమ్ వ్యాలీ కాలనీ, ఆకాష్ లేఅవుట్, గ్రీన్ పార్క్ కాలనీ, ఏపిఆర్ విల్లాస్, జిఎలోసి భవన్ విల్లాస్, హైరైజ్ విల్లాస్, ఏజిఎల్ ఫీడర్‌లో ఉదయం 10గంటల నుండి 11:30 గంటల వరకు ఎస్ఆర్ఆర్ హైట్స్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రోడ్, మైస్పేస్ 2 ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు. అలాగే ఎస్ఎస్ 11కేవీ జర్నలిస్ట్ కాలనీ ఫీడర్‌లో ఉదయం 10:30గంటల నుండి 11:30 గంటల వరకు జర్నలిస్ట్ కాలనీ, బండారీ లే అవుట్ రోడ్ నెంబర్ 5 నుండి 10 వరకు విద్యుత్ ఉండదని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

**కొంపల్లిలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..**

11కేవీ దూలపల్లి ఐడిఏ 1 ఫీడర్‌లలో రాత్రి 11:30 గంటల నుండి 12 గంటల వరకు దూలపల్లి పారిశ్రామిక ప్రాంతం, వెన్నాయ్ ఫీడర్‌లో ఉదయం 11:30గంటల నుండి 1 గంటల వరకు సినిప్లానెట్, ఎన్‌సిఎల్ నార్త్ కాలనీ, ఎన్‌సిఎల్ సాయిబాబా ప్రాంతం, జయభేరి ఫీడర్‌లో రాత్రి 11గంటల నుండి 11:30 గంటల వరకు జయభేరి కాలనీ, బ్యాంక్ కాలనీ, శ్రీనివాస కాలనీ, కొంపల్లి ఫీడర్‌లో కొంపల్లి (వి) సెంట్రల్ పార్క్, మున్సిపల్ ఆఫీస్ లేన్‌లో ఉదయం 10:30గంటల నుండి 11 గంటల వరకు అపర్ణ ఫీడర్‌లో రాత్రి 10:30గంటల నుండి 11 గంటల వరకు అపర్ణఫామ్ తోట, సెంట్రల్ పార్క్, మైకాస్ స్టెర్లింగ్, నూజివీడు ఫీడర్‌లో 12 గంటల నుండి 12:30 గంటల వరకు నూజివీడు కంపెనీ, గజానన, రాయల్ పార్క్ ఫేజ్ 2, విస్తారా, మైరా, అమృత, ఎన్‌సిఎల్ ఫీడర్‌లో ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ఎన్‌సిఎల్ కాలనీ ప్రాంతం, సినీ ప్లానెట్ వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

## పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
### సిఐటియు

**నిజాంపేట్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా నియమితులైన కమీషనర్ సౌజన్యను శుక్రవారం సిఐటియు యూనియన్ నాయకులు కార్మికులు మర్యాదపూర్వంగా కలిసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమ చేసే తత్వం నిబద్ధతతో కార్పొరేషన్‌కు అంకితభావంతో సేవచేసి స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు సాధించామన్నారు. కార్మికులకు పనిచేసే పని ప్రదేశాల్లో భద్రత కల్పించడంలో, వారు పారిశుధ్య సేవలకు వినియోగించే వస్తువులను అందించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. అనంతరం సౌజన్య స్పందిస్తూ కార్మికుల సమస్యలు వేతనాలు సెలవులు అదేవిధంగా పని ప్రదేశాల్లో భద్రత, పనిముట్లు అందించే దానికి సత్వరమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.చంద్రశేఖర్, జి.వెంకటరాజం, ఎన్.ఎల్లమ్మ, పి.పెంటయ్య, నరసింహ, సత్యనారాయణ, నరసింహ, లక్ష్మీ, అలివేలు, సుగుణమ్మ, యాదమ్మ, చెన్నయ్య, వెంకన్న, రమేష్ నాగేశుం, యాదయ్య, మహిపాల్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదుపై దృష్టిసారించాలి

**గోషామహల్,సెప్టెంబర్ 20ప్రభాతవార్త:** దేశంలో బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర కార్యాలయ కోఆర్డినేటర్ డి.గోపాల్‌జీ, గోల్కొండ బిజెపి జిల్లా అధ్యక్షులు వి.పాండు యాదవ్‌తో కలిసి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రారంభించిన బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు విశేష స్పందన లభిస్తుందన్నారు. బిజెపి పార్టీ శ్రేణులు అంకిత భావం, చిత్తశుద్ధితో ఇచ్చిన లక్ష్యాన్ని చేధించాలన్నారు. పట్నాలనుంచి పల్లెలవరకు బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేఖ, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రాంగ్‌సైడ్ డ్రైవింగ్ ప్రమాదకరం

**బేగంపేట సెప్టెంబరు 20,ప్రభాతవార్త :** రాంగ్‌సైడ్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకరరాజు తెలియజేసారు. శుక్రవారం సికింద్రాబాద్ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఉద్యోగులకు టీటీఐ బేగంపేట ఆధ్వర్యంలో టీటీఐ ఏసీపీ అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యోగులకు హెల్మెట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. 2024లో ఇప్పటి వరకు రాంగ్‌రూట్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌లపై 2,97,000కేసులు బక్ అవగా ఒక వ్యక్తి మరణించారని, 128మంది గాయపడ్డారని అన్నారు. గడచిన ఏడాది ఎనిమిది మంది మరణించగా 150మంది గాయపడ్డారని తెలిపారు. మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ 1000లు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. రోడ్డు మీద నడిచే సమయంలోనూ అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. వాహనాలకు భీమా తప్పకుండా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 50మంది ఉద్యోగులు బ్రాంచి మేనేజర్ బైసాని కిషోర్ బాబు, అడ్మిన్ శ్రీవాస్తవ, హీరో మోటార్స్ ప్రైలి మేనేజర్ సాధిక్, సాగర్, అబ్దుల్ మాజిద్ పాల్గొన్నారు.

## తెలుగు చలనచిత్ర మణిమకుటం అక్కినేని నాగేశ్వరరావు

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** తెలుగు చలనచిత్ర మణిమకుటం అక్కినేని నాగేశ్వరరావు అని జాతీయ కవి సుద్దాల అశోక్‌తేజ అన్నారు. అక్కినేని విభిన్న పాత్రలలో నటించి ఆ సినిమాలతో చిరంజీవిగా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచారన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో 'అభినందన సాంస్కృతిక సాంఘిక సేవా సంస్థ, సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ముగింపు సందర్బంగా 'అక్కినేని అభిమానుల పండుగ' కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేత్రి డాక్టర్ ఇ.భవానీ, సంజయ్ కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది. తిరుమల బ్యాంక్ నంగునూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్‌తేజ మాట్లాడుతూ అనునిత్యం తనకుతాను చెక్కుకున్న శిల్పి అని, తాత్విక విద్యలను తెలిసిన అధునాతన యోగి అని అన్నారు. వేదికను, వెండితెరను జయించిన మహానటుడు అక్కినేని నాగేశ్వరరావు అని అన్నారు. హాజరైన ఈ కార్యక్రమంలో ప్రముఖ నటీమణి, శాస్త్రీయ నృత్యకళాకారిణి మంజుభార్గవి, ప్రముఖ దర్శకులు రేలంగి నర్సింహారావు, శ్రీమణి, విశిష్ట ఎస్టేట్స్ అధినేత ఆర్.వెంకటేశ్వరరావు, ప్రముఖ రచయిత్రి డాక్టర్ కె.వి.కృష్ణకుమారి, 'శ్రమశక్తి' అవార్డుగ్రహీత పొన్నాడ మోహనరావు, ఐదు రాష్ట్రాల నుంచి అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా అక్కినేని సినిమా సన్నివేశాల వీడియో క్లిప్పింగ్‌ల ప్రదర్శన, అక్కినేని క్విజ్ జరిగింది. 'లలిత గాన తిలక' సంయుక్త బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు, గాయనీ గాయకులు పాటలు అలరించాయి.

### డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానికులకే
## మంజూరు చేయాలి : ఆకుల సతీష్

**నిజాంపేట్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** బాచుపల్లి మండలంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో డబుల్ బెడ్ రూమ్‌లో పేద ప్రజలకు కేటాయించగా స్థానిక కోటా కింద మంజూరు చేయడానికి ఖాళీగా ఉంచి 134 ప్లాట్లను, దుండిల్ మండలం డి.పోచంపల్లి నందు డబుల్ బెడ్ రూమ్‌లలో 176 ప్లాట్లను స్థానిక కోటా కింద మంజూరు చేయడానికి ఉంచినవి తక్షణమే స్థానిక మండలాల పరిధిలో అర్హులైన ప్రజలకు ఎంపిక చేసి కేటాయించాలని, రెండు మండలాలు కలిపి 310ప్లాట్లను రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ అధికారులు, హౌసింగ్ బోర్డు అధికారుల ప్రయత్నాలను తక్షణమే నిలిపి వేసే విధంగా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఆకుల సతీష్ కలెక్టర్, ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదల కోసం ప్రధానమంత్రి రూమ్‌ల నిర్మాణం జరిగింది. ఈ పథకంలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి నందు 2500 ప్లాట్లు అదేవిధంగా దుండిగల్ డిపోచంపల్లి నందు మూడు వేల పై చిలుకు డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు నిర్మాణం చేపట్టి, గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావిడిగా కేటాయింపులు చేయడం జరిగిందన్నారు. కాగా రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డిపోచంపల్లి, బాచుపల్లి నందు 310 ప్లాట్లను స్థానికులకు కేటాయించకుండా రాజేంద్రనగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇవ్వడం కోసం క్షేత్రస్థాయి పర్యటనకు రావడంపై తాము తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తున్నామన్నారు. తక్షణమే స్థానికంగా డబుల్ బెడ్ రూమ్‌ల కోసం అప్లై చేసుకున్న వారిలో నుంచి లాటరీ సిస్టం ద్వారా ఎంపికచేసి స్థానికులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్‌రావు, మాధవరావు, ఎల్లస్వామి, కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసావిత్రి కన్య ఉన్నత పాఠశాల 82వ వార్షికోత్సవ వేడుకలు
### పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 20ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించడం ద్వారా ఏదైన సమాజంలో సాధించ వచ్చునని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం మహరాజ్‌గంజ్‌లోని సావిత్రి కన్య ఉన్నత పాఠశాల 82వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గవర్నర్ బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్ గౌంటిశంకర్‌యాదవ్, ఎమ్మెల్సీ యెగ్గేమల్లేశంలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఆడపిల్లలు అరిష్టం కాదని, ఆడపిల్లలంటే అదిలక్ష్మి అని అన్నారు. మహిళలకు హిందు సంప్రదాయంలో ఉన్నత స్థానం ఉందన్నారు. ఈ భవనం పైఅంతస్థు నిర్మాణం కొరకు 50లక్షల రూపాయల నిధులను మంజూరు చేశానన్నారు. అవసరమైతే మరింత సాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు. పాఠశాల అనుకుని ఉన్న దేవాదాయ శాఖ ఖాళీస్థలాన్ని విద్యార్థులు ఆడుకునేందుకు ప్రభుత్వానికి నామామాత్రపు ధర చెల్లించ స్థలం స్కూల్‌కు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం, కార్పొరేటర్ గౌంటిశంకర్‌యాదవ్, పాఠశాల సలహాదారులు దేవర రాజేశ్వర్, పాఠశాల అభివృద్ధి కమిటి చైర్మన్ కట్టమల్లేశంలు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి నేటి విద్యార్థులు గొప్ప గుర్తింపు పొందేందుకుగాను ఉన్నతమైన విద్యాభోదనలు అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డి.రాఘవేందర్, టి.క్యాట్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బి.వివేకానంద, విజయానంద్, ఆర్.దయానంద్, డి.సోమేశ్వర్‌గుప్త, క్యాతం రాధాకృష్ణ, సూర్యకాంత్, వేణుగోపాల్, కాలే అమర్‌నాథ్, హరి, ఎం.సతీష్‌లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, బాలికలతోపాటు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు. మాజీ ప్రిన్సిపల్ కస్తూరిన్ని ఘనంగా సన్మానించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 50 వేలు విరాళం

**బేగంపేట సెప్టెంబరు 20,ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాల వెల్లువ కొనసాగుతూ ఉంది. శుక్రవారం బేగంపేట విమానాశ్రయంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ డైరక్టర్ వరుడు వి రావు చేతుల మీదుగా ఎయిర్‌పోర్ట్ ఉద్యోగుల తరుపున రూ 50 వేల రూపాయల చెక్కును డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్కకు అందజేసారు. ఈ కార్యక్రమంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీ

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** అట్టహాసంగా నిర్వహించిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్-2024లో జరిగిన కొన్ని ఇబ్బందులను అధిగమించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని మహాసభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టంగుటూరి రామకృష్ణ, డాక్టర్ పసుమర్తి మల్లికార్జునరావు, మీడియా కమిటీ చైర్మన్ కౌటికె విఠల్ వివరించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్-2024 సందర్భంగా వచ్చిన ప్రతినిధులకు సంబంధించి లోటస్ ట్రావెల్స్ డిఫాల్ట్‌తో సంబంధం ఉన్న దురదృష్టకర పరిస్థితితో వేడుక కప్పివేయబడిందని, ఫలితంగా చాలా మంది వ్యక్తులు నష్టపోయారని, ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధిత సభ్యులతో ఐక్యంగా ఉంటామన్నారు. ప్రభావితమైన వారందరికీ మద్దతు, భరోసా ఉంటుందని, మహాసభ నాయకత్వం బాధ్యులు జవాబుదారీగా ఉండాలని పోరాడుతామని, బాధితులను పరిష్కరించడానికి, పరిహారం ఇవ్వడానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. తక్షణమే అన్ని నిజమైన క్లెయిమ్‌లను పరిశీలించడానికి నిపుణుల కమిటీని ఏర్పాటు చేస్తున్నామని, కన్వెన్షన్ ద్వారా చెల్లించిన రిజిస్ట్రేషన్ రుసుమును త్వరితగతిన తిరిగి పొందుతారని నిర్ధారించుకోండన్నారు.

## అనిర్వచనీయ నటనకు తార్కాణం మహానటి సావిత్రి

**రవీంద్రభారతి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** చలనచిత్రసీమలో మహానటి సావిత్రి అనిర్వచనీయ నటనకు తార్కాణమన్న ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఆమె నటనాచాతుర్య సహకారంతోనే ఎంతోమంది మహానటులుగా వెలుగొందారని, సావిత్రి వెండితెర, నిజజీవితంలో నటించ లేదని, నటనలో జీవించారని ప్రశంసించారు. ప్రఖ్యాత సినీ పరిశోధకుడు, సంగమం ఫౌండేషన్ అధ్యక్షుడు సంజయ్ కిషోర్ రచించిన సావిత్రి క్లాసిక్స్ గ్రంథ అభినందన సభ శుక్రవారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో డా. పెండ్యాల హరినాధబాబు సభాధ్యక్షతన ఘనంగా జరిగింది. సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి, కుమారుడు సతీష్‌కుమార్, కిమ్స్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు బొల్లినేని కృష్ణయ్య సమర్పణలో జరిగిన ఈ అభినందన సభలో ముఖ్యఅతిథిగా తమ్మారెడ్డి భరద్వాజ, విశిష్ట అతిథులుగా రేలంగి నరసింహారావు, రోజారమణి, వై.విజయ, శివనాగేశ్వరరావు, చిట్టిబాబు, శివపార్వతి, శృతి, స్వప్న, ఎస్.వి.రామారావు, డా. అనంతలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు సావిత్రి వీరాభిమానిగా సంజయ్‌కిషోర్ ఆమె జీవిత చరిత్రనే కాకుండా 47 సినిమాల్లో సావిత్రి నటవిశిష్టతను, చాతుర్యాన్ని, ప్రతిభను విశేషంగా ఆవిష్కరించారని తెలిపారు. సావిత్రి తెలుగువారి ఆరాధ్య దైవమని, ఆమె చరిత్ర ప్రపంచవ్యాప్తంగా తెలియజేసేందుకు ఈ గ్రంథాన్ని ఆంగ్ల భాషలోకి తప్పక అనువదించాల్సిన అవసరముందని నొక్కివక్కాణించారు. చివరిగా రచయిత సంజయ్ కిషోర్ సావిత్రి క్లాసిక్స్ గ్రంథ ప్రచురణకు సహకరించిన పలువురిని ఘనంగా సత్కరించారు. ప్రముఖ గాయని డి.సురేఖామూర్తి కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించి రక్తికట్టించారు.

## అక్టోబర్ 15 నుంచి ఎస్ఎఫ్ఏ క్రీడాపోటీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** స్పోర్ట్స్ ఫర్ ఆల్ 2024-25 ఛాంపియన్‌షిప్‌లో భాగంగా అక్టోబర్ 15నుంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఏ వ్యవస్థాపక సభ్యులు రాజస్ జోషి ఓప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ వేదికగా 8క్రీడాంశాల్లో తొలి ఎడిషన్ వచ్చేనెల 15న మొదలవుతుందన్నారు. అక్టోబర్ 30వ తేదీవరకు జరిగే ఈకేటగిరీలో మొదటి ఎడిషన్ తర్వాత బెంగళూరు, పూణే, ముంబైలో నిర్వహిస్తామని వెల్లడించారు. కాగా జిల్లా, జోనల్, రాష్ట్రం, జాతీయ స్థాయిలో రాణించిన అథ్లెట్లు, గత ఎస్ఎఫ్ఏ ఛాంపియన్‌షిప్‌లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, స్విమ్మింగ్, టెన్నిస్ ఆటల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన వారికి ఎస్ఎఫ్ఏ ప్ర ఎడిషన్‌లో అవకాశం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీలన్నీ క్రీడాకారులకు ప్రొఫెషనల్ అథ్లెట్లుగా మారడానికి దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు.

## కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకాల అమలులో గత ప్రభుత్వం విఫలం: బండి రమేష్

**వివేకానందనగర్ కాలనీ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ పథకాలను అమలు చేయడంలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని బాలానగర్ మండల ఆఫీస్‌లో కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ అంటూ గొప్పలు చెప్పుకుంటున్న గత టిఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లయిన వారికి చెక్కులు ఇవ్వకపోవడం శోషనీయమని అన్నారు. అర్హులైన అందరికీ పథకాలు అందేలా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, జి.వెంకటేశ్వరరావు, లక్ష్మయ్య, పుష్పరెడ్డి, దినేష్‌కుమార్, గంధం రాజు, రమేష్, మేకల రమేష్, ప్రవీణ్ కృష్ణరాజ్‌పుత్, మధుగౌడ్, సతీష్‌గౌడ్, జోనయతి, వనజ, సంధ్యలు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురైన వ్యక్తికి నష్టపరిహారం అందజేత

**జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** రెండేళ్ల క్రితం విద్యుత్ షాక్‌కుగురైన సెంట్రింగ్ కూలీ త్రిపాల్‌నాయక్ జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలోని రెండవ అంతస్తులో పని చేస్తుండగా పక్కనే ఉన్న 11కేవీ విద్యుత్ వైర్ తగలడంతో శరీరం పాక్షికంగా కాలడంతో గాయాల పాలయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి బాధితుడిని ఆదుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇటీవల బాధితుడికి విద్యుత్ శాఖ నుంచి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం మంజూరు కాగా శుక్రవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడు త్రిపాల్ నాయక్‌కు ఎమ్మెల్యే కెపి వివేకానంద, విద్యుత్ శాఖ అధికారులు చెక్కును అందజేశారు.

## ప్రతిభకు పట్టం..

**నిజాంపేట్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నిర్వహిస్తున్న 108 నిమిషాల గణేష్ కాన్వాస్ పెయింటింగ్ ఛాలెంజ్ లో పాల్గొని విశ్వగురు ప్రపంచ రికార్డు సాధించాలని ప్రముఖ నాసికా చిత్రకారులు, సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఫౌండర్, డైరెక్టర్ లయన్ డా. సత్యవోలు రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 29వ తేదీన విశ్వగురు వరల్డ్ రికార్డ్ బ్రేకింగ్ గణేష్ పెయింటింగ్ ఈవెంట్‌ను ప్రైమ్ 9 టీవీ ఛానెల్ మీడియా భాగస్వామిగా నిర్వహిస్తునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్, కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు, గృహిణీలు, చిత్రకారులు, డ్రాయింగ్ టీచర్లు వయసు సంబంధం లేకుండా ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం బాచుపల్లిలోని విఆర్ఎస్ విజ్ఞాన జ్యోతి స్కూల్ నందు సెప్టెంబర్ 29 ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9849490663 / 9959971679 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవలసిందిగా తెలిపారు.

### ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో జీవితంతో
## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
### -తెలంగాణ ఉన్నతవిద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో జీవితంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలంగాణ ఉన్నతవిద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ లింబాద్రి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జీవితంలో ఎదుగుదలకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కాకా వెంకటస్వామి జీవితాలను ఆదర్శంగా మలుచుకొన్నానని కొనియాడారు. కళాశాల కార్యదర్శి, ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసించుటకు అనేక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సమాజంలో ఉన్నతంగా రాణించి కళాశాలకు గొప్పపేరును అందించాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ సరోజా వివేకానంద్ మాట్లాడుతూ కళశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నాణ్యమైన విద్యను భోధించుటకు చక్కని సదుపాయాలను కలిగించామన్నారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన ప్రస్తుత ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, సివిల్ సర్వెంట్ ఈ కళాశాల విద్యా ర్థులు కావడం కాక వెంకట స్వామి కళాశాలకు కీర్తినందించారన్నారు. కళాశాల డైరెక్టర్ విష్ణుప్రియ, ప్రిన్సిపాల్ శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ కుమారస్వామి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మహిళలను ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్ మేళా

**నార్సింగి, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సుందర్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన "ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా" మహిళలు, చిన్నారులను విశేషంగా ఆకట్టుకుంటుంది. గత పదేళ్లుగా ఇక్కడే ఈ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తూ తక్కువ ధరకే వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు అందజేస్తున్నారు. ముఖ్యంగా మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్, బనారస్, లినెన్, కళంకారి, బెంగాల్ కాటన్ చీరలు, లేడీస్ ప్యాన్సీ టాప్స్, డిజైనర్ బ్లౌజెస్, లక్నో చికెన్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ, జైపూర్ బెడ్‌షీట్స్, కొండపల్లి బొమ్మలు ఇలా అనేకరకాల వస్త్రాలు, వస్తువులు ఆడ,మగ అందరిని ఆకట్టుకుంటున్నాయి. ఈ మేళాను ఎప్పుడు ఏర్పాటుచేసినా ప్రజలు తండోప తండాలుగా వస్తు తమకు ఇష్టమైన చీరలు, ఇతర వస్తువులు తీసుకెళ్తు న్నారు. మరో పక్షం రోజులు సుందర్ గార్డెన్‌లో ఈ మేళా కొనసాగుతుందని నిర్వాహకులు వివరించారు. కొండపల్లి బొమ్మలు కొనేందుకు చిన్నారులు ఎగబడుతున్నారు.

## పేద విద్యార్థులకు చేయూత

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** పూర్వ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థినికి నగదు పురస్కారాన్ని ప్రదానం చేసే కార్యక్రమం శుక్రవారం బాగ్‌లింగంపల్లి వివిఎస్టీ యూనియన్ కార్యాలయం ఆవరణలోని అజామాబాద్ కెవికె ప్రభుత్వ స్కూల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీకార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి హాజరై ఎస్ఎంసిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన డి.బ్యూలాకు రూ.10వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు బాబీ, నరేందర్‌గౌడ్, రవియాదవ్, మల్లేష్, రణధీర్‌రెడ్డి, సత్యనారాయణ, రాములు, మధు, అతిక్, శంకర్, పాఠశాల హెడ్‌మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, వెంకటేష్, అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నయ్యకు నివాళి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నేత దీటి రామ్‌చందర్ పెదన్న దీటి కన్నయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యుడు ముఠాగోపాల్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు కన్నయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నేత ముఠానరేశ్ తదితరులు ఉన్నారు.

## పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు
### -యువజన కాంగ్రెస్‌నేత అరవింద్‌కుమార్‌యాదవ్

**చిక్కడపల్లి, సెప్టెంబరు 20 ప్రభాతవార్త:**

పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలు అని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నేత ఎం.అరవింద్‌కుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా ఉండేందుకు పెద్దపీట వేస్తున్నారని, ప్రభుత్వం సంపూర్ణసహకారాన్ని అందిస్తోందన్నారు. గాంధీనగర్ నల్లపోచమ్మ దేవాలయం చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత సాయికీర్త్(బబ్లీ) గురువారం అరవింద్‌కుమార్ యాదవ్ ద్వారా బోనాల చెక్కును అందుకున్నారు. గణేష్‌నవరాత్రోత్సవాలు, బోనాలు, త్వరలో రాబోయే దేవీశరన్నవరాత్రోత్సవాలను ప్రారంభమవుతాయని, బతుకమ్మ పండుగలను కూడా భక్తులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## రూ.80 వేలు పలికిన ఓల్డ్ మలక్ పేట్ శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ గణేష్ లడ్డు



రూ 80 వేలకు గణేష్ దక్కించుకున్న నర్సింగ్ ను అభినందిస్తున్న పి టి శంకర్ ముదిరాజ్ తదితరులు

**మలక్ పేట ,సెప్టెంబర్ 19, ప్రభాతవార్త:**
ఓల్డ్ మాలక్ పేట శ్రీ వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డూను రూ. 80 వేలకు న్యూజిలాండ్ నర్సింగ్ దక్కించుకున్నారు. వేలంలో గణేష్ లడ్డూను దక్కించుకున్న నర్సింగ్ ను నిర్వాహకులు పిటి శంకర్ ముదిరాజ్, రామకృష్ణ, వెంకటరమణ, జగన్ మోహన్ రెడ్డి, నరేంద్ర ముదిరాజ్, నర్సింగ్ రావు, రాజు,విక్రమ్, వేణు తదితరులు అభినందించారు.

## రూ. 88 వేలు పలికిన శంకర్ నగర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ లడ్డు



రూ 88 వేలకు గణేష్ లడ్డూన్ తప్పించుకున్న జయకృష్ణ యాదవ్ శ్రీకాంత్ యాదవ్ అభినందిస్తున్న పగిలిన నర్సింగ్ తదితరుల

**మలక్ పేట ,సెప్టెంబర్ 19 ప్రభాతవార్త :**
ఓల్డ్ మలక్ పేట శంకర్ నగర్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ లడ్డూను వేలంలో రూ. 88 వేలకు జయ కృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ లు దక్కించుకోగా వారిని నిర్వాహకులు పగిళ్ల నర్సింగ్, జోగు భిక్షం, రాజు, జోగు శంకర్ తదితరులు అభినందించారు.

### ఒపెన్ జిమ్‌కు మరమ్మతులు చేయండి : కార్పొరేటర్ బన్నాల గీత



ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో పాడైన ఒపెన్ జిమ్ పరికరాలు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**
ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలోని పాడైన ఒపెన్ జిమ్ పరికరాలను తక్షణమే మార్చి కొత్త వాటిని ఏర్పాటు చేయాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒపెన్ జిమ్ పరికరాల పాడైన విషయంపై సోషల్ మీడియాలో రావడంతో స్పందించి జిమ్‌ను పరిశీలించారు. ఒపెన్ జిమ్ రిపేరు చేసి పక్కనే మరో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాకర్స్ ఇబ్బంది లేకుండా కొత్త జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ దృష్టికి తీసుకుని వచ్చి కొత్త జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జిమ్ సమస్య పరిశీలించిన కార్పొరేటర్‌ను వాకర్స్ ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డితో ఉప్పల్ కాంగ్రెస్ నేతల భేటి



ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డితో బేటి అయిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు

**ఉప్పల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనిరెడ్డి, సీనియర్ నేత తవిడబోయిన గిరిబాబు తదితరులు వేం నరేందర్‌రెడ్డిని కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని, పార్టీ కోసం పనిచేస్తున్న వారికి తగు గుర్తింపు ఇవ్వాలని కోరారు. నామినేటెడ్ పోస్టులలో స్థానికులకు అవకాశం కల్పించాలని విన్నవించారు. దీనిపై వేం నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

### హబ్సిగూడలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రామంతాపూర్ మసీదులో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**
మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలోని మసీదులలో ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హబ్సిగూడ నవరంగ్‌గూడలో నయిమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, తౌఫిక్, రఫీక్, షబ్బీర్ తదితరులతో కలిసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లిం సోదరులు ఆనందోత్సవాలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు చేసుకుంటారని తెలిపారు. సర్వమానవ, సమానత్వం, శాంతి స్థాపనే లక్ష్యంగా మహ్మద్ ప్రవక్త బోధనలు సాగించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నామ్ రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, జిల్లు, భాను, జంగయ్య,శాగ శ్రీధర్, రఘు, భాస్కర్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. బాలాపూర్ మండల తహసీల్దార్ ఇందిర ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి చెక్కుల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ జి.రఘు, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్, సుక్క శివకుమార్, యాతం పవన్ కుమార్ యాదవ్, రామోజీ అమిత శ్రీశైలంచారి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, భీమిడి స్వప్న జంగారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుదు గుండోజు రఘునంద నాచారి, మర్రి జగన్మోహన్‌రెడ్డిలతో పాటు రామిడి రాంరెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబితారెడ్డి సమక్షంలో చెక్కులను పంపిణీ చేస్తున్న బడంగ్‌పేట్ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

## రామంతాపూర్‌లో ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం



శ్రీనివాసపురంలో జరిగిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**
రామంతాపూర్ శ్రీనివాసపురంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటి అధ్యక్షులు నాగారం శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కోడపర్తి రామచంద్రచారి, కోశాధికారి గోవిందారం కోటేశ్వరచారి, ఉపాధ్యక్షులు రాళ్లబండి కుమార్‌చారి, సంయుక్త కార్యదర్శి కశ్యప నాగరాజుచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మధన్‌మెహన్‌చారి, జెఎసి చైర్మన్ కుందారం గణేషాచారి, శిల్పి శశిధర్‌చారి, నాగారం భాస్కరచారి, కాసోజు నరసింహాచారి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి, కాంగ్రెస్ నేత కంది ఆగిరెడ్డి, పసుల ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయంలో ప్రతి ఏటా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతోజు శ్రీనివాసాచారి, ఎల్లాచారి, పలువురు ఆలయ కమిటి నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## నేటి సుపోషిత బాలికలే -రేపటి శక్తివంతమైన మహిళలు

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరెడ్‌మెట్,సెప్టెంబర్20 ప్రభాతవార్త:**
ఐసిడియస్ అల్వాల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30వరకు నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమం నేరెడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జి.కె సరస్వతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముగింపు వేడుకల్లో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న సేవలు ఎనలేనివన్నారు. వారికి ఇప్పటికి పెండింగ్ లో ఉన్న జీతాలతో పాటు జీతాల పెంపు కోసం ప్రభుత్వంతో చర్చిస్తామనన్నారు. ప్రభుత్వ పధకాలు అంగన్‌వాడీ కార్యకర్తలతకు అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వాతి, కార్పొరేటరు సబిత అనిల్ కిశోర్ గౌడ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి, సునిత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి, నాయకులు రావుల అంజయ్య, బద్దం పరుశరామ్‌రెడ్డి, జి.కె హన్మంత్‌రావు, అంగన్‌వాడీ సుపర్‌వైజర్లు, సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.



పోషణ మాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి..

## గుర్రంగూడలో నిర్మిస్తున్న రోడ్ల పరిశీలన



గుర్రంగూడలో రహదారులను పరిశీలిస్తున్న మేయర్ పారిజాత: చిత్రంలో కార్పొరేటర్ దడిగ శంకర్ తదితరులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని గుర్రంగూడలో నిర్మాణం జరుగనున్న రోడ్లను శుక్రవారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. స్థానిక 6, 7 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ డిఇఇ యాదయ్య, ఎఇఇ సాయిరాంలతో పాటు స్థానిక నాయకులు, కాలనీవాసులతో కలిసి ఆమె రోడ్ల పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణం కోసం సిద్ధం చేసిన రహదారులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుర్రం లక్ష్మారెడ్డి, జక్కిడి విష్ణువర్ధన్‌రెడ్డి, గొరిగె అయిలమ్మ, గడ్డం లింగారెడ్డి, పలువురు స్థానికులు, కాలనీవాసులతో పాటు బడంగ్‌పేట్ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నాయకుడు పెద్దబావి బాబు పాల్గొన్నారు.

### తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి..



తిరుమల తిరుపతి సన్నిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి..

**నేరెడ్‌మెట్,సెప్టెంబర్20 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందాలని,రాష్ట్ర క్యాబినెట్‌లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు మంత్రి పదవి దక్కాలని, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి రావాలని కోరుతూ నేరెడ్‌మెట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెన్నారెడ్డి తిరుమలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజల కోసం నిత్యం పాటుపడే మ౦చి మనసున్న వ్యక్తి మైనంపల్లి హన్మంత్‌రావు అని అన్నారు. వారి కుటుంబం ఎల్లప్పుడు బాగుండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

### డ్రైనేజీ,సిసి రోడ్డు పనులు ప్రారంభం



మేయర్‌తో కలిసి అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శోభా ఆనంద్‌రెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 29వ డివిజన్ బడంగ్‌పేట్ కాలనీల్లో తలపెట్టిన డ్రైనేజీ నిర్మాణపు పనులు అదే విధంగా 10వ డివిజన్ కుర్మల్‌గూడ ఇందిరానగర్‌లో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్‌రెడ్డి, బొద్రమోని రోహిణి రమేష్ ముదిరాజ్‌లతో పాటు ఆయా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఇ వినీల్‌గౌడ్, బడంగ్‌పేట్ మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

### బడంగ్‌పేట్‌లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు



వీధులను శుభ్రం చేస్తున్న బడంగ్‌పేట్ పారిశుధ్య కార్మికులు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శుక్రవారం స్వచ ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశానుసారం సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది బాలాపూర్ పెద్ద చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో వీధులను స్పెషల్ డ్రైవ్ కింద శుభ్రపరిచారు. ఈ పనులను కమీషనర్ రఘు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ యాదగిరి, సానిటేషన్ జవాన్లు, కార్మికులు పాల్గొన్నారు.

### తాగుడుకు బానిసై భార్యను కొట్టి చంపిన భర్తకు జీవిత ఖైదు

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
మద్యానికి బానిసై కట్టుకున్న భార్యను కడతేర్చిన ఓ కసాయి భర్తకు కోర్టు జీవిత ఖైదు విధించింది. వివరాల్లోకి వెళ్తే.. మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నందనవనంలో నివాసం ఉండే కూలీ పనులు చేసే చిట్టోళ్ళ వీరయ్య అలియాస్ వీరప్పన్ (48) తాగుడుకు బానిసై భార్యతో గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలో 2022వ సంవత్సరంలో తాగిన మత్తులో భార్యపై దాడి చేసి ఆమె మృతికి కారణమయ్యాడు. దీంతో అప్పట్లో మీర్‌పేట్ పిఎస్‌లో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కోర్టుల మూడవ ఎడి న్యాయమూర్తి శుక్రవారం తుది తీర్పునిచ్చారు. ఈ మేరకు వీరయ్యకు జీవిత కాలపు జైలు శిక్షతో పాటు రూ. వెయ్యి జరిమానా విధించారు.

### బిజెపి సభ్యత్వ నమోదు అందజేత

బేగంబజార్,సెప్టెంబర్ 20ప్రభాతవార్త: బిజెపిని బలోపేతం చేయడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదుపైప్రత్యేక దృష్టి సారించమని జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పేర్కొన్నారు.శుక్రవారంజాంబాగ్ డివిజన్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి బిజెపి పార్టీకి సభ్యత్వ నమోదు విశేష స్పందన లభిస్తుందన్నారు.

### దళిత మహిళపై దాడికి పాల్పడ్డ వారిపై చర్య తీసుకోవాలి : ఆకుల



స్వరూపరాణిని పరామర్శిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
దళిత మహిళపై దాడికి పాల్పడ్డ ఎమ్మెల్యే అనుచరులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సరూర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్‌కుమార్ డిమాండ్ చేశారు. గాయాలతో బాధపడుతున్న స్వరూపరాణి డాక్టర్స్ కాలనీలోని సాయిసంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కార్పొరేటర్ శుక్రవారం ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అనుచరులు సరూర్నగర్ గణేష్ నిమజ్జనంలో గలాటా సృష్టించి దళిత మహిళ స్వరూపరాణిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.స్వరూపరాణికి జరిగిన అవమానానికి, అన్యాయానికి తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, దళిత నాయకులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలి : పవన్



కాలనీవాసులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:**
కాలనీలలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పాటు చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ సూచించారు. న్యూసమతపురికాలనీ రోడ్డు పక్కన చెత్తను వేస్తున్నారని దీంతో కాలనీలో దుర్వాసన వస్తుందని, పక్కనే ఆసుపత్రి వుండటంతో ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని ఆసుపత్రి యాజమాన్యం, కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ శుక్రవారం అక్కడికి వెళ్లి సంబంధిత పరిశుద్ధ విభాగం సూపర్వైజర్ లక్ష్మయ్య, రాంకీ సంస్థ సూపర్వైజర్ విజయభారతిని పిలిపించి సమస్యను పరిశీలించారు. వెంటనే చెత్త డంపింగ్ పాయింట్ తీసేయాలని, ఇక్కడ చెత్త వేయకుండా చూడాలని కోరారు. రోడ్డు మార్గంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చెత్తను శుభ్రం చేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా కాలనీలో రోడ్డు సమస్య, వర్షపు నీటి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ పర్యటనలో డాక్టర్ భవానిరెడ్డి, కాలనీ సెక్రెటరీ శ్రీనాథ్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు రూ.10 లక్షల వితరణ



సిఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న వెంకట్రావు

**వనస్థలిపురం, సెప్టెంబర్ 20.ప్రభాతవార్త:**
వరద బాధితుల సహాయార్థం శ్రీఇందు విద్యాసంస్థల చైర్మన్ రంగినేని వెంకట్రావు ఇబ్రహీంపట్నం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. వరదల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వానికి అండగా నిలవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కు అందజేశామని వెంకట్రావు తెలిపారు.

### జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలి : పోల్కమ్ శ్రీనివాస్



ఎంపీ మల్లు రవికి సమస్యల గురించి వివరిస్తున్న పోల్కమ్ శ్రీనివాస్

**మలకొపేట ,సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:**
జలమండలి కాంట్రాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్‌సెక్రటరీ పోల్కమ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల సమస్యలను పరిశీలించాలని కోరుతూ ఆయన ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ మల్లు రవిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఛీఫ్ సెక్రటరీకి వినతిపత్రం సమర్పించడం జరిగిందని వివరించారు. జలమండలిలో అన్యువల్ మెయింటెనెన్స్ సెక్షన్ టెండర్ విధానాన్ని తక్షణమే పొడిగించకుండా గతంలోని పాత విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :**
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఉప్పల్, రామంతాపూర్,హబ్సిగూడ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఉప్పల్ భగాయత్ ఎఇ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ లక్ష్మినారాయణ కాలనీ పీడర్ పరిధిలోని టివికాలనీ, గాంధీనగర్, నేతాజీనగర్, అరవింద్‌నగర్, శ్రీరమణపురం, చర్చికాలనీ, శ్రీరామకాలనీ, కెటిఆర్‌కాలనీ,జనప్రియ అపార్ట్‌మెంట్స్, డంపింగ్ యార్డు తదితర ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాంరెడ్డినగర్ పరిధిలోని రాంరెడ్డినగర్, వాసవినగర్, శ్రీనగర్ కాలనీ, బాలకృష్ణనగర్, కెసిఆర్‌నగదర్, లక్ష్మి శ్రీకాంత్‌కాలనీ, సాయి కృష్ణనగర్, శ్రీరామకాలనీ తదితర ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుంచి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

**హబ్సిగూడ పరిధిలో..**

హబ్సిగూడ పరిధిలోని హెచ్‌ఎంటి పీడర్ పరిధిలోని హైకోర్టు కాలనీ, బాపూజీనగర్, హెచ్‌ఎంటినగర్, పెద్ద చెరువు తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు, హబ్సిగూడ పీడర్ పరిధిలో కాకతీయనగర్, గ్రీన్‌హిల్స్‌కాలనీ, బృందావన్‌కాలనీ, వసంత విహార్ కాలనీ, వివినగర్‌లలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.